TITLE CODE: APTEL16281
తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ
సంపుటి : 01 | సంచిక : 126 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, ఏప్రిల్ 6, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# జగన్ పాలనలో రాష్ట్రం విధ్వంసం



## గొడ్డలి గుర్తు పెట్టుకుంటే సరిపోతుంది
## నరసాపురంలో ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు

**భీమవరం, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్) :**

సీఎం జగన్ తన ఎన్నికల గుర్తుగా గొడ్డలిని పెట్టుకోవాలని తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎద్దేవా చేశారు.5 ఏళ్ల జగన్ పాలనలో ఏమైనా సాధించారా అని ప్రశ్నించారు. యువకుల జీవితాలను అంధకారం చేశారని మండిపడ్డారు. ఆయన పాలనలో అన్ని వర్గాలు నాశనం అయ్యాయని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు నరసాపురంలో ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు పాల్గొని సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ రివర్స్ పాలనలో రాష్ట్రం రివర్స్ అయ్యిందని ధ్వజమెత్తారు. ఏ ప్రభుత్వం అయినా ఆదాయం పెంచి ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలన్నారు. గోదావరి అనగానే గుర్తుకొచ్చేది దేశానికి అన్నం పెట్టే అన్నదాత అని చెప్పారు. అటువంటి అన్నదాత ఈ రోజు ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్వా రంగాన్ని జగన్ సంక్షోభంలో పెట్టారని.. కరెంటు ఛార్జీలు పెంచారని విరుచుకుపడ్డారు.



6

## యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

- రెపో రేటును 6.5 శాతంగా కొనసాగింపు
- ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడి

7

## ఈసీకి ఎవరైనా ఫిర్యాదు చేయొచ్చు

- రోజూ సాయంత్రం వేళల్లో అందుబాటులో ఉంటాం
- ఎపి ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా

5

## నేను వైఎస్ బిడ్డను..ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

- ధర్మం మావైపు..అధర్మం అటువైపు ఉంది
- మీరే న్యాయనిర్ణేతలు ..ఎన్నికల ప్రచారంలో షర్మిల

**కడప, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

తాను వైయస్ఆర్ బిడ్డనని.. వైయస్ఆర్ ఎలా ప్రజలకు అందుబాటులో ఉన్నారో.. అలాగే తానూ ఉంటానని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ప్రజలకు స్పష్టం చేశారు. వైయస్ఆర్ లాగా సేవ చేసే భాగ్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కడప జిల్లాలో న్యాయయాత్రలో భాగంగా ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ ఎన్నికల బరిలో ఓ వైపు వైయస్ఆర్ బిడ్డ, మరోవైపు వైయస్ వివేకా హత్య కేసులో నిందితుడు ఉన్నారన్నారు. ఓ వైపు న్యాయం ఉందని తెలిపారు. ఆ వైపు అధర్మం ఉంది, నా వైపు ధర్మం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఆ వైపు అధికారం, నగదు ఉంది, మరి ప్రజలు ఎవరిని గెలిపిస్తారో.. నిర్ణేతలు మీరేనంటూ ఈ సందర్భంగా ప్రజలకు ఆమె సూచించారు. కడప లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వైయస్ షర్మిల బరిలో దిగారు. ఆమెకు ప్రత్యర్థిగా, వైసీపీ అభ్యర్థిగా వైయస్ అవినాష్ రెడ్డి పోటీ చేస్తున్నారు. దీంతో కడపలో రాజకీయం ఆసక్తికరంగా మారింది. మరోవైపు వైయస్ వివేకా హత్య కేసులో వైయస్ అవినాష్ రెడ్డితోపాటు ఆయన తండ్రి వైయస్ భాస్కరరెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దాంతో కడప ఎంపీగా ఎవరు గెలుస్తారనే అంశంపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఇక ఇప్పటికే అంటే... 2014, 2019లో జరిగిన వరుస ఎన్నికల్లో కడప ఎంపీగా వైయస్ అవినాష్ రెడ్డి గెలుపొందారు. అయితే 2019 ఎన్నికల్లో కడప ఎంపీగా వైయస్ షర్మిలను నిలబెట్టేందుకు ఆమె చిన్నాన్న వైయస్ వివేకానందరెడ్డి ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆయన హత్యకు గురయ్యారనే ఓ ప్రచారం అయితే నడుస్తోంది. అయితే కడప ఎంపీగా పోటీ చేయాలని వైయస్ వివేక... చనిపోయే ముందు తనకు సూచించారని చెప్పిన విషయం విధితమే. ఇక కడప ఎంపీ అభ్యర్థులుగా అటు అధికార వైసీపీ, ఇటు పీసీసీ చీఫ్ వైయస్ షర్మిల, మరోవైపు టీడీపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి బరిలో దిగారు. దీంతో కడప ఎంపీగా ప్రజలు ఎవరిని ఆదరిస్తారనే ఓ చర్చ అయితే జిల్లా వ్యాప్తంగా వాడి వేడిగా నడుస్తోంది.



## ఉప్పల్‌లో.. మ్యాచ్ వీక్షించిన సీఎం రేవంత్

హాజరైన పలువురు సినీ సెలబ్రిటీలు



2


## ఆంధ్రప్రదేశ్ ఓపన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

### DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# నేడు తుక్కుగూడలో కాంగ్రెస్ జనజాతర

- పదిలక్షల మందితో భారీ సభకు ఏర్పాట్లు
- మరోమారు ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు
- కాంగ్రెస్ పెద్దల సమక్షంలో భారీగా చేరికల ప్లాన్

**హైదరాబాద్, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

తుక్కుగూడ సభకు కాంగ్రెస్ ముమ్మర ఏర్పాట్లు చేసింది. శనివారం జరిగే జనజాతర సభకు 10లక్షల మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జనజాతర సభకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేతో పాటు.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరుకానున్నారు. తుక్కుగూడ సెంటిమెంట్ ను మరోసారి నమ్మింది కాంగ్రెస్. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే సభ నుంచి ఆరు గ్యారంటీలు ప్రకటించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు అదే సెంటిమెంట్ తో దేశ వ్యాప్తంగా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ క్రమంలో ఏర్పాట్లను మరోమారు మంత్రులు శుక్రవారం పరిశీలించారు. కాంగ్రెస్ పట్ల ఆదరణ పెరిగిందని, ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రులు సీతక్క, శ్రీదర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు అన్నారు. సమయానికి సభకు చేరుకోవాలని వారు ప్రజలను కోరారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సమరం కోసం పూరించిన శంఖారావం.. పోటెత్తిన జనం.. చెప్పిమరీ అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పార్టీ. అందుకే.. తమకు కలిసొచ్చిన తుక్కుగూడ సెంటిమెంట్‌ను లోక్‌సభ ఎన్నికల్లో కూడా రిపీట్ చేస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఈనెల ఆరున శనివారం సాయంత్రం జరిగే తుక్కుగూడ జనజాతర సభతో హిస్టరీ రిపీట్ చేయాలన్నది రేవంత్ టీమ్ లక్ష్యం. పదిలక్షలమంది జనాన్ని సమీకరించాలన్నది టా÷-గ్గ÷ట్. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లాంటి జాతీయ నేతలు హాజరయ్యే సభ కనుక దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ. 70 ఎకరాల్లో సభ, 550 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు? వారం రోజులుగా రూపుదిద్దుకుంటున్న సభా వేదిక.. ఆదిలాబాద్ మొదలు ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి భద్రాచలం వరకు జరుగుతున్న జన సమీకరణ? ఇవన్నీ కలిసి తుక్కుగూడ సభ తెలంగాణ రాజకీయాల్లో మోస్ట్‌వాంటెడ్‌గా మార్చేశాయ్. వీటన్నికంటే ముఖ్యంగా పాంచ్‌న్యాయ్-పచీస్ గ్యారంటీస్ పేరుతో లాంచనంగా విడుదలైన కాంగ్రెస్ మేనిఫెస్టో తుక్కుగూడ సభావేదిక మీదే జనానికి పరిచయం కాబోతోంది. అందుకే దేశం చూపు తుక్కుగూడ వైపు అంటూ ప్రచారం చేసుకుంటోంది కాంగ్రెస్ పార్టీ. కనీసం 13 ఎంపీ స్థానాలు గెలవాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ.. ఆ మేరకు పార్టీ లీడర్‌షిప్‌ను బలోపేతం చేసుకుంటోంది. గేట్లెత్తేశామని ఓపెన్‌గా చెప్పిమరీ ఆపరేషన్ ఆకర్ష్ షురూ చేస్తోంది. అందుకే తుక్కుగూడ సభను చేరికల సభగా కూడా అంతర్గతంగా ప్రకటించుకుంటోంది. కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలుంటాయని ఇప్పటికే సంకేతాలు కూడా వచ్చేశాయ్. హైకమాండ్ సమక్షంలో పార్టీలో చేర్చుకునేందుకు కొన్నాళ్లుగా ప్రతిపక్ష నేతలకు గాలం వేస్తోంది కాంగ్రెస్ పార్టీ. టచ్‌లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు జరుపుతూ వస్తోంది టీమ్ ఆఫ్ రేవంత్ రెడ్డి. ఏ పార్టీ నుంచి ఎవరెవరు ఎంతెంతమంది కాంగ్రెస్‌లో చేరతారనే చర్చ కూడా జోరుగా జరుగుతోంది. ఒక్క గులాబీ పార్టీ నుంచే ఏకంగా 12 మంది కీలక నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## ఉప్పల్ మ్యాచ్ వీక్షించిన సిఎం రేవంత్

- హాజరైన పలువురు సినీ సెలబ్రిటీలు







**హైదరాబాద్, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ మైదానంలో సరదాగా ఐపిఎల్ మ్యాచ్ తిలకించారు. పలువురు సెలబ్రిటీలు కూడా మ్యా÷- వీక్షించేందుకు వచ్చారు. ఐపిఎల్ మ్యాచ్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగే మ్యాచ్‌ను ఆయన వీక్షించారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేశ్ కూడా ఈ మ్యాచ్ చూసేందుకు శుక్రవారం ఉప్పల్ మైదానానికి వచ్చారు. ఈ క్రమంలో వీరిద్దరు కలిసి మ్యాచ్‌ను వీక్షిస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉప్పల్ క్రీడా మైదానంలో సీఎం రేవంత్ రెడ్డి సందడి చేశారు. హైదరాబాద్- చెన్నై మధ్య జరుగుతోన్న ఐపీఎల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేశారు. కుటుంబంతో కలిసి ఆయన మ్యాచ్‌ను తిలకిస్తున్నారు. రేవంత్ రెడ్డిని చూసిన క్రికెట్ అభిమానులు సీఎం.. సీఎం.. అంటూ కేరింతలు కొట్టారు. అలాగే, ప్రముఖ సినీ నటులు చిరంజీవి, వెంకటేశ్, బ్రహ్మానందం, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, పట్నం సునీతా రెడ్డి పాటు పలువురు ప్రముఖులు మ్యాచ్ తిలకిస్తూ కనిపించారు. మ్యాచ్‌కు అభిమానులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఇరు జట్ల ఫ్యాన్స్ పోటాపోటీగా తరలి రావడంతో స్టేడియం అంతా ఆరెంజ్, పసుపు రంగులమయమైంది. కాగా సీఎం రేవంత్ రెడ్డి రోజువారీ కార్యక్రమాల్లో చాలా చాలా బిజీగా ఉంటారనే విషయం తెలిసిందే. క్షణం తీరికలేని షెడ్యూల్ ఉంటుంది. అయితే ఐపీఎల్‌లో కీలక జట్టు అయిన చెన్నై సూపర్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ తలపడుతున్న నేపథ్యంలో కాస్త ఆట విడుపుగా రేవంత్ రెడ్డి క్రికెట్ మ్యాచ్‌ను చూస్తున్నారు. కాగా సీఎంలు ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించడం ఇదే తొలిసారి కాదు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఐపీఎల్ మ్యాచ్‌లను వీక్షించిన విషయం తెలిసిందే. గతేడాది తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అయితే చెన్నై ఆటగాళ్లను ప్రత్యక్షంగా కలిసి మాట్లాడారు కూడా. ఎంఎస్ ధోనీతో అయితే కుటుంబ సభ్యులంతా కలిసి ఫొటోలు కూడా దిగిన విషయం తెలిసిందే.

## నేటి మేమంతా సిద్ధం సభ షెడ్యూల్ విడుదల

**నెల్లూరు,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):**

మేమంతా సిద్ధం బస్సుయాత్ర 9వ రోజు శనివారం షెడ్యూల్‌ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం శుక్రవారం విడుదల చేశారు. ఈ యాత్రలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉదయం 9 గంటలకు చింతరెడ్డి పాలెం రాత్రి బస చేసిన ప్రాంతం దగ్గర నుంచి బయలుదేరుతారు. కొవ్వూరు క్రాస్, సున్నబట్టి, తిప్ప, గౌరవరం మీదగా ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్దకు చేరుకొని భోజన విరామం తీసుకుంటారు. అనంతరం కావలి క్రాస్ మీదుగా కావలి జాతీయ రహదారి చేరుకుని సాయంత్రం 3 గంటలకి బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. సభ అనంతరం ఏలూరుపాడు, ఉలవపాడు క్రాస్, సింగరాయకొండ క్రాస్, ఓగురు, కందుకూరు, పొన్నలూరు,వెంకుపాలెం మీదుగా జువ్విగుంట క్రాస్ వద్ద రాత్రి బసకు చేరుకుంటారు.

## విఐపి లేఖలకు టిటిడి బ్రేక్

- సామాన్యుల దర్శనాలకు ప్రాధాన్యం

**తిరుపతి, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

వచ్చే మూడు నెలల్లో తిరుమలలో భక్తుల రద్దీ పెరుగుతుందని అంచనా వేస్తోంది టిటిడి. వచ్చే మూడు నెలల పాటు రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టిటిడి ఈవో ధర్మా రెడ్డి తెలిపారు. తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలోని మీటింగ్ హాల్‌లో నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమం అనంతరం వేసవిలో ఏర్పాట్లపై వివరాలను వెల్లడించారు. వేసవిలో విఐపి బ్రేక్ దర్శనాన్ని రద్దు చేయాలని టిటిడి బోర్డు తీర్మానం చేసిందని.. తద్వారా సాధారణ భక్తుల దర్శనానికి ఎక్కువ సమయం ఉండేలా చూస్తామన్నారు. సాధారణ భక్తుల సౌకర్యార్థం సాధారణ భక్తులకు ఎక్కువ దర్శన వేళలు ఇస్తూ సిఫార్సు లేఖలపై విఐపి దర్శనాన్ని టిటిడి రద్దు చేసిందని తెలిపారు. క్యూ లైన్లు, కంపార్ట్‌మెంట్లు, బయట లైన్లలో వేచి ఉన్న భక్తులకు అన్నప్రసాదం, మజ్జిగ, అల్పాహారం, నిరంతరాయంగా పంపిణీ చేస్తామన్నారు. వైద్య సదుపాయాలు కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. అలాగే తిరుమల మాడ వీధులు, నారాయణగిరి గా÷-డ్గ÷న్స్ వెంబడి కూల్ పెయింటింగ్స్ వేయించడంతో పాటుగా తాగునీరు పాయింట్లు వంటివి ఏర్పాటు చేస్తామన్నారు. అంతేకాదు ఎన్నికల కోడ్ కూడా అమల్లో ఉండటంతో టిటిడి సిఫార్సు లేఖల్ని అనుమతించడం లేదు. జూన్ 4న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.. కాబట్టి జూన్ 10 వరకు ఈ లేఖల్ని అనుమతించే అవకాశం ఉండదని సమాచారం.

## కెసిఆర్ అవినీతి సొమ్మును ప్రజలకు పంచుతాం

- కాళేశ్వరంపై సిబిఐ విచారణ కోరుతాం
- విమర్శలకూ ఓ హద్దుండాలన్న మంత్రులు

**హైదరాబాద్, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

కూతురు కల్వకుంట్ల కవిత జైలుకు పోయిందని కేసీఆర్ ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ మీడియా సమావేశంలో కేసీఆర్ వ్యాఖ్యలపై కోమటి రెడ్డి స్పందించారు. కేసీఆర్ ఆస్తులపై విచారణ జరపాలని, ఆయన జైలుకు పోవడం ఖాయమని మంత్రి అన్నారు. కేసీఆర్ ఆస్తులు జప్తు చేసి జనాలకు పంచుతామని చెప్పారు. కాళేశ్వరం అవినీతిపై క్యాబినెట్ తీర్మానం చేసి సీబీఐ ఎంక్వైరీ కోరంతామని అవినీతిపై లెక్క తేల్చుతామని ఆరోపించారు. లక్ష అబద్దాలు ఆడి కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని పాలించారని కోమటి రెడ్డి విమర్శించారు. కుక్కలు, నక్కలు అని మాకు తీట్టొచ్చని కౌంటర్ ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్‌ల గురించి అడిగితే.. తనను శాసనసభ నుంచి బయటకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను తప్పు చేస్తే జైలుకు ఎందుకు పంపలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. తప్పు చేసినట్లు నిరూపిస్తే తానే రాజకీయాల నుంచి తప్పుకుంటా అని ఆయన తేల్చి చెప్పారు. కేసీఆర్ అవినీతి అక్రమాలకు కాళేశ్వరం పరాకాష్టగా మారిందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అధికారం పోయిందనే ఆవేదనలో కేసీఆర్ ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్‌ని కొరికిసంపుతా అంటే ఏంటో కేసీఆర్ చెప్పాలని నిలదీశారు. ఆయన ఇష్టమున్నట్లు మాట్లాడితే తమ క్యాడర్ చూసుకుంటుందని హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని గ్యారంటీలను రాష్ట్రంలో అమలు చేశామని వివరించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మిగిలిన గ్యారంటీలను అమలు చేస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తుక్కుగూడ సభతో సత్తా చాటుతామని అన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయమని అన్నారు.

## ఉప్పల్ క్రికెట్ స్టేడియం వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

ఐపీఎల్ మ్యాచ్ జరుగుతున్న ఉప్పల్ స్టేడియం వద్ద క్రికెట్ ఫ్యాన్స్ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. మ్యాచ్ టికెట్లున్నా లోపలికి అనుమతించడం లేదంటూ స్టేడియం వద్ద క్రికెట్ అభిమానులు ఆందోళనకు దిగారు. స్టేడియం ఎంట్రీ గేట్ 4 వద్ద ఉన్న బారికేడ్లను తోసేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, క్రికెట్ ఫ్యాన్స్‌కు మధ్య తోపులాట జరిగడంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు టికెట్లున్నవారందరినీ క్యూలో ఉంచి ఒక్కొక్కరినీ లోపలికి పంపించడంతో గొడవ సద్దుమణిగింది. టాటా ఐపీఎల్ 2024లో భాగంగా హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్), చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్కే) మధ్య రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఉప్పల్ స్టేడియానికి క్రికెట్ ఫ్యాన్స్ భారీగా తరలివచ్చారు. చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ కావడంతో ధోనీ అభిమానులు పెద్ద ఎత్తున? స్టేడియంకు వచ్చినట్లు చెబుతున్నారు.

## కాంగ్రెస్ మోసాలు అనుభవంలోకి వచ్చాయి

- రాములకు హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

మేనిఫెస్టోల పేరుతో మోసపూరిత హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని, తర్వాత వాటిని విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి శుక్రవారం ఒక బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ మోసాలు ఇప్పటికే అనేకసార్లు అనుభవపూర్వకంగా రుజువైనందున, మళ్లీ మేనిఫెస్టోల పేరుతో ప్రజలను మోసం చేయవద్దని సూచిస్తున్నామని లేఖలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని, వారికే ఎంపీ టికెట్ కూడా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మారిన వెంటనే పదవి పోయేలా చట్టం తీసుకొస్తామని మేనిఫెస్టోలో ప్రకటించడం హాస్యాస్పదమని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టడానికి అరచేతిలో స్వర్గం చూపిస్తూ హామీలివ్వడం తర్వాత చేతులు ఎత్తేయడం మీకు అలవాటేనని లేఖలో హరీశ్‌రావు చురకంటించారు. 'కాంగ్రెస్ మోసం చరిత్రలో ఎన్నోసార్లు రుజువయింది. మీ నాయకత్వంలోనే 2004, 2009 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. రెండు సందర్భాల్లోనూ అటు కేంద్రంలో ఇటు ఆంధ్రప్రదేశ్‌లో మీరే అధికారంలోకి వచ్చారు. ఇచ్చిన అన్ని హామీలన్నింటిని విస్మరించారు. పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడానికి మళ్లీ మీరు తెలంగాణలో పర్యటిస్తున్నారు. అసలు మీ మేనిఫెస్టోలకు ఏమైనా విలువ ఉన్నదా ? ఒక్కదానినైనా అమలు చేశారా ? అలాంటి వారికి మేనిఫెస్టోలు ఎందుకు? ఈసారి మీ మేనిఫెస్టోలో చెప్పిన మాటలకు చేతలకు ఏమాత్రం పొంతనలేదని విషయం ఇప్పటికే రుజువైంది. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి ఇచ్చిన హామీలు అమలు చేయాలని మీరు చెప్పలేదు. హామీలు ప్రకటించడమే తప్ప వాటిని అమలు చేసే విషయంలో ఏమాత్రం శ్రద్ధ లేని మీకు, మళ్ళీ కొత్త హామీలను ఇచ్చే నైతిక హక్కు లేదు. తెలంగాణ ప్రజలను మళ్లీమళ్లీ మోసం చేయాలనుకునే మీ ఎత్తుగడలు ఇక ముందు సాగబోవు అనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నా' అని లేఖలో హరీశ్‌రావు తెలిపారు.

## టిడిపిలో చేరిన ఎంపి రఘురామ

- చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిక

**భీమవరం, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణం రాజు టీడీపీలో చేరారు. పాలకొల్లు సభలో చంద్రబాబు సమక్షంలో ఆయన టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కూటమి తరపున ఎంపీగా పోటీ చేస్తానని చాలా రోజుల రఘురామ అంటున్నప్పటికీ ఆయనకు టికెట్ దక్కలేదు. నరసాపురం ఎంపీగా పోటీ చేయాలని చివరి వరకూ ప్రయత్నించినప్పటికీ లాభం లేకపోయింది. అయితే, చంద్రబాబు ఆయనకు రాజ్యసభ సీటు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రఘురామ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు వల్లే ఈ రోజు ప్రాణాలతో ఉన్నానని అన్నారు. రాష్ట్రంలో కూటమి తప్పకుండా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రఘురామ టీడీపీలో చేరటంతో చాలా కాలంగా కొనసాగుతున్న సస్పెన్స్ కి తెరపడింది. మరి, ఆయన కూటమి తరపున ప్రచారం చేస్తాడా లేదా అన్నది వేచి చూడాలి.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । ఏప్రిల్ । 6 । 2024


## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ -జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

**కర్నూలు, ఏప్రిల్ 05 (పీపుల్స్ మోటివేషన్):-**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, అటువంటి మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించడమే నిజమైన నివాళి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా నగరంలోని ఆర్ఎస్ రోడ్డు కూడలిలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు డా.బాబు జగ్జీవన్ రామ్ అన్నారు.కేంద్ర మంత్రి గా పని చేసిన సమయం లో అట్టడుగు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడని, వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం భావితరాలకు మార్గదర్శకులుగా ఉండాలన్నారు.భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం ప్రశంసనీయం అని తెలిపారు.. బాబు జగ్జీవన్ రామ్ గారిని స్ఫూర్తి గా తీసుకొని ప్రతి కుటుంబంలోని పిల్లలను బాగాచదివించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగలక్ష్మీదేవి, సెట్కూర్ సీఈఓ రమణ, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తాం





- కొట్టె మల్లికార్జున బిజెపి యువ నాయకులు

**డోన్, ఏప్రిల్ 04 (పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఎన్నికల వేడి మొదలైంది అనే విషయం అందరికి తెలిసిందే. ఎన్నికల షెడ్యూలు విడుదల అవ్వగానే అన్ని రకాల రాజకీయ పార్టీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ప్రచార కార్యక్రమంలో మునిగిపోయారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బిజెపి యువనాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ బిజెపి, టిడిపి, జనసేన పార్టీలు త్రిముఖ కూటమిగా వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపే లక్ష్యంగా పోటీ చేస్తున్నాయి. మొత్తం 175 సీట్లలో బిజెపి 10 ఎమ్మెల్యే 6 ఎంపీ,టిడిపి 144 ఎమ్మెల్యే 17 ఎంపీ ,జనసేన 21 ఎమ్మెల్యే 2 ఎంపీ సీట్లలో పోటీ చేస్తున్నాయి. ఏపీలో అందరి కళ్ళు డోన్ అసెంబ్లీ వైపే ఉన్నాయని చెప్పొచ్చు ఎందుకంటే ఏపీ ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి ప్రాతినిత్యం వహిస్తున్న డోన్ అసెంబ్లీలో త్రిముఖ కూటమి బిజెపి టిడిపి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి కుమారుడు మాజీ కేంద్ర రైల్వే మంత్రి, మాజీ ఎంపీ కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి గెలుపు కోసం మరియు నంద్యాల జిల్లా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి గెలుపు కోసం పోరాడతాము. నంద్యాల జిల్లా మరియు డోన్ అసెంబ్లీ గడ్డలో త్రిముఖ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి నియంతృత్వ పోకడలతో ప్రజా వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని రాష్ట్రంలోనే కాకుండా, నంద్యాల జిల్లాలో అలాగే డోన్ నియోజకవర్గంలో గద్దె దింపి డాక్టర్ బై రెడ్డి శబరి, కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి గెలుపును విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడుకు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్ కోసం, యువత కోసం కృషి చేస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు,ఏపీ బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరికి కానుకగా ఇస్తామని మీడియాతో బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి బాబు జగజీవన్ రామ్ -యుటిఎఫ్ డోన్

**డోన్, ఏప్రిల్ 05 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ పట్టణ ప్రాంతీయ కార్యాలయంలో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. దేశంలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి, అణగారిన వర్గాల వారికి సరైన న్యాయం జరగాలంటే రాజ్యాధికారం బడుగు బలహీన వర్గాల వారి చేతుల్లో ఉండాలని అంబేద్కర్ బలంగా విశ్వసించారు. ఈ సూత్రాన్ని నమ్మి, ఆచరించిన వారిలో బాబు జగజ్జీవన్ రాం ఒకరు అని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి వై సుబ్బరాయుడు అన్నారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు కేశవరెడ్డి, డోన్ మండల గౌరవ అధ్యక్షులు సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, ప్యాపిలి మండల అధ్యక్షులు కృష్ణ నాయక్ ,క్రిష్ణగిరి మండల అధ్యక్షుడు రామమూర్తి డోన్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ నాల్గు దశాబ్దాలు అవిరళ కృషి చేసిన బాబూ జగజ్జీవనరాం పాత్ర చిరస్మరణీయమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లతీఫ్, చంద్రమోహన్, రమేష్ నాయుడు, బాల రంగారెడ్డి, ప్రసాద్, రామకృష్ణుడు, శ్రీనివాసరెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ రాష్ట్ర ప్రజ నాట్యమండలి కళాకారుల ముగింపు సభ




**నంద్యాల, ఏప్రిల్ 04 (పీపుల్స్ మోటివేషన్):**

నంద్యాల పట్టణంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజానాట్యమండలి పాటల శిక్షణ శిబిరం ముగింపు సభ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సిపిఐ కార్యదర్శి సత్తిబాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కళాకారులకు న్యాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాకారుల బృందం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ ఎన్నిక




**డోన్, ఏప్రిల్ 05 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ తాలూకా నాల్గవ తరగతి ఉద్యోగస్తుల భవనంలో ఉద్యోగుల నూతన కార్యవర్గం ను ఏపీ ఎన్జీవోస్ అధ్యక్ష మరియు కార్యదర్శులు అయిన సమి అల్లా, ప్రేమకుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగినది. డోన్ తాలూకా నాల్గవ తరగతి అధ్యక్షులుగా ఎస్. షేక్షావలి రెవెన్యూ సహాధ్యక్షులు గా హరిప్రసాద్, కార్యదర్శి గా మధుసూదన్ మునిసిపల్ ట్రెజరర్ గా అబ్రార్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా పూల కృష్ణ,అనిత,వసంత నాయుడు, సహాయ కార్యదర్శిగా లక్ష్మీ భాగ్యమ్మ,చెన్నకేశవులను ఎన్నుకోవడం జరిగినది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన నూతన కార్యవర్గాన్ని ఏపీ ఎన్జీవోస్ నాయకులు అభినందించారు, ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శైక్షవలి మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగుల హక్కులకోసం పాటుపడతనని తెలియచేసారు.

## పత్తికొండ నియోజకవర్గం సిపిఐ అసెంబ్లీ అభ్యర్థిగా పి. రామచంద్రయ్య.

**పత్తికొండ, ఏప్రిల్ 05 (పీపుల్స్ మోటివేషన్):-**



ఇండియా కూటమి బలపరుస్తున్న పత్తికొండ నియోజ కవర్గం సిపిఐ అసెంబ్లీ అభ్యర్థిగా పి. రామచంద్రయ్య ను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ ప్రకటించారు. శు క్రవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటుచేసిన ఇండియా కూటమి ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇండియా కూటమి లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఒక పార్లమెంట్ స్థానానికి ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు తమ అభ్యర్థులను పోటీలో నిలుపుతున్నామని, అందులో పత్తికొండ నుండి పి. రామచంద్రయ్య ఎన్నికల బరిలో నిలుస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేసేవారిని అసెంబ్లీకి పంపాలన్నారు. అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్య మాట్లాడుతూ పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ప్రజా పోరాటాలు చేపట్టే వారిని ఆదరించాలన్నారు. జిల్లాలో పత్తికొండ నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని, గత పాలకులు ఈ ప్రాంత అభివృద్ధికి ఏమాత్రం కృషి చేసింది లేదన్నారు. సిపిఐ పోరాట ఫలితంగానే హంద్రీనీవా ప్రాజెక్టు సాధించడం జరిగిందన్నారు. ఈ ప్రాంత రైతులు టమోటా పంటను ఎక్కువ సాగు చేస్తారని, టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని కేవలం ఎన్నికల నినాదంగా మాత్రమే హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసింది లేదన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేసే తనను ఆదరిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



## జనం గుండెల్లో జగన్ - ఇంటింటి ప్రచారంలో స్పష్టం : జింకల నాగన్న



**శిరివెళ్ల, ఏప్రిల్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశ చరిత్రలోనే ఎవరు ఏ నాయకుడు అమలు చేయని విధంగా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు ఆర్థిక సహాయం జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల భిజెంద్ర రెడ్డి జనం గుండెల్లో ఉన్నారని భోయలకుంట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ జింకల నాగన్న పేర్కొన్నారు. శిరివెళ్లలో ఆయన మాట్లాడుతూ ఇంటింటి ప్రచారానికి వెళుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలను నుండి లభిస్తున్న అపూర్వ ఆదరణ ప్రజల హృదయాలలో ఎంతగా ఉన్నారో అర్థమవుతున్నదని జింకల నాగన్న తెలిపారు. రాష్ట్రంలో జగనన్నను ఆళ్లగడ్డలో గంగుల నానిని గెలిపించుకునేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

## నేటితో ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశానికి గడువు ముగింపు




**శిరివెళ్ల, ఏప్రిల్ 05 (పీపుల్స్ మోటివేషన్):-**

శిరివెళ్ల లోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 6 వ తేదీ (శనివారం) చివరి తేదీ అని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ బేగం తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 21వ తేదీన ఉదయం 10 నుండి 12 గంటల వరకు స్థానిక పాఠశాలలో నిర్వహిస్తామన్నారు. నాణ్యమైన ఉచిత విద్య, ఆంగ్ల మాధ్యమంలో ఆరవ తరగతి నుండి 12వ తరగతి వరకు స్థానిక మండలంలో చదువుకోవాలి అంటే ఏకైక మార్గం ఆదర్శ పాఠశాలకు సబంధించి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎవరైనా ఇంకనూ దరఖాస్తు చేసుకోకపోతే చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష తెలుగు మరియు ఆంగ్లంలో ఉంటుందని, తెలుగు మాధ్యమంలో చదివిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అని చెప్పారు.

## జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు





**పత్తికొండ, ఏప్రిల్ 05 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ పట్టణం పాతపేటలోని అహలేసున్ని జామియా మసీదు నందు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత గురువులు మహమ్మద్ షహజాద్ రంజాన్ నెల యొక్క విశిష్టతను, ప్రాముఖ్యతను ప్రసంగించారు. నేడు షబ్ ఎ ఖాద్ర్ లేదా లైలాతుల్ ఖాదర్ (పెద్ద రాత్రి) ఉంటుందన్నారు. రంజాన్ నెల చివరి శుక్రవారం ను జుమ్మాతుల్ విధా గా పరిగణిస్తామన్నారు. ప్రార్థనలకు పెద్ద ఎత్తున ముస్లింలు హాజరయ్యారు.ప్రార్థనల అనంతరం దువా చేశారు. కార్యక్రమంలో హఫీజ్ ఫారూఖ్ నిజామి, జామియా మసీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దళిత దిగ్గజం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి

- **యం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుక**

**దేవనకొండ, ఏప్రిల్ 05 (పీపుల్స్ మోటివేషన్):-**

దళిత దిగ్గజం బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతి వేడుకలను దేవనకొండ గ్రామ పంచాయితీ నందు యం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు జెగ్గుల సుధాకర్ మరియు గుమ్మరాళ్ళ అంజినయ్య మండల నాయకులు జయన్న గద్దరాళ్ల సూరి ఘనంగా ఏర్పాటు చేశారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబూజీగ ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ భారతదేశపు గొప్ప దళితులలో ఒకరు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు అని 1908లో బీహార్‌లో జన్మించిన జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు. ఎమర్జెన్సీకి నిరసనగా కాంగ్రెస్‌ను వీడి జనతా పార్టీ ప్రభుత్వంలో డిప్యూటీ ప్రధాన మంత్రి గా పనిచేశారు అని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఉప ప్రధాని, కార్మిక శాఖ మంత్రిగా దేశ అభివృద్ధి ప్రధాతగా బాబు జగ్జీవన్ రామ్ వితం ఆదర్శనీయమన్నారు. బాబు జగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల ఆషాజ్యోతి నిరంతర కృషీవలుడు భారతదేశ స్వరాజ్యంతో పాటు ఈ దేశ పునరనిర్మాణంలో ఏంతో ముఖ్య పాత్ర పోషించారన్నారు. మొదటిసారి అంటరానితనం, అణచివేతలకు గురైన దళితుల పక్షాన నిలబడి కుల వివక్షపై ఆగ్రహించిన తొలి నాయకులు బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. దళిత జాతి అభ్యున్నతికీ ఎంతగానో తొడ్పాడ్డారని వారు అన్నారు ఈకార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ భర్త బండ్లయ్య మరియు బంగి రంగన్న బొజ్జప్ప నాయుడు వడ్డే గోవిందు మచపురం ఈరన్న దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం-భారత కమ్యూనిస్టు పార్టీ




**నందికొట్కూరు, ఏప్రిల్ 05 (పీపుల్స్ మోటివేషన్):-**

పట్టణంలోని జై భీమ్ పార్క్ నందు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కి కుల రహిత సమాజాన్ని నిర్మించడానికి ఆయన ఎంతో కృషి చేశారని బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు రఘురాంమూర్తి, ఏఐఎస్ఎఫ్ నాయకులు దినేష్, వినోద్, ఐసా నాయకులు రంగస్వామి, ఏఐటియుసి నాయకుడు రమేష్ పాల్గొన్నారు.

## ఆదరించి ఆశీర్వదించండి అభివృద్ధికి పట్టం కట్టండి

- **జగన్ కు మరో అవకాశం ఇస్తే అలూరును అభివృద్ధి చేస్తా : బుసినే విరుపాక్షి**





**ఆలూరు, ఏప్రిల్ 05 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్నికల ప్రచారంలో బుసినే విరుపాక్షి కి బ్రహ్మారథం పట్టిన మనేకుర్తి గ్రామ ప్రజలు. గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం..మరింత అభివృద్ధి చేసేందుకు ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించిన బుసినే విరుపాక్షి. ఈ రోజు ఆలూరు నియోజకవర్గం ఆలూరు మండలం అంగస్కల్, మనేకుర్తి, ఏ గోనెహాల్ గ్రామాలలో జిల్లా జెసిఎస్ కో-ఆర్డినేటర్ తెర్నేకల్ సురేందర్ రెడ్డి తో కలసి బుసినే విరుపాక్షి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. భారీ జన సందోహం మధ్య.. ప్రజల ఆత్మీయ ప్రేమానురాగాలు. కార్యకర్తలు, నాయకుల ఉత్సాహాల నడుమ సాగిన బుసినే విరుపాక్షి ఎన్నికల ప్రచారంలో చేశారు. ఆదరించి ఆశీర్వదించి అభివృద్ధికి పట్టంకట్టాలని ఆలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి ప్రజలను కోరారు. అంగస్కల్ మనేకుర్తి ఏ గోనెహాల్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లకు తెలియజేశారు.

## రుద్రవరంలో ఎన్నికల ప్రచారం



**కర్నూలు, ఏప్రిల్ 05 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు మండలం రుద్రవరం గ్రామంలో చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేదల పక్షాన ఉంటూ ప్రజలకు మంచి చేసిందని ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి ప్రసన్నకుమార్, వైస్ ఎంపీపీ నెహెమియా తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన రామానంద్



**నర్సంపేట, ఏప్రిల్ 05 (పీపుల్స్ మోటివేషన్):-**

వరంగల్ జిల్లా ఓబిసి అధ్యక్షులు ఓర్సు తిరుపతి సోదరుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓర్సు వెంకన్న-సాయమ్మ దంపతుల కుమారుడు ఓర్సు రాజశేఖర్-త్రివేణి గార్ల వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన టిపీసీసీ సభ్యులు పెండెం రామానంద్.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు ఆడెపు రామదేవి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ బాయి, పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, నాయకులు బీరం భాస్కర్ రెడ్డి, కొప్పు అశోక్, గద్ద అఖిల్, మేడం కుమార్, తక్కళ్లపల్లి ఉమాదేవి, బాణాల ప్రసన్న, గద్ద జ్యోతి, నకినబోయిన అమల, అడ్డగట్ల రాజేందర్, వాంకుడోత్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## కవితను ప్రశ్నించనున్న సిబిఐ

**న్యూఢిల్లీ, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితకు వరుసగా చిక్కులు తప్పడం లేదు. మనీ లాండరింగ్ చేశారంటూ ఈడీ అరెస్టు చేసి జైల్లో పెట్టింది. ఇప్పుడై జైల్లో ఉన్న కవితను ప్రశ్నిస్తామంటూ సీబీఐ రంగంలోకి వచ్చింది. తమకు అనుమతి కావాలని ఢిల్లీ కోర్టులో పిటిషన్ వేసింది. పిటిషన్ ను విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. ఇంటరాగేట్ చేయడానికి లేదా స్టేట్ మెంట్ రికార్డు చేయడానికి అనుమతి కావాలని సీబీఐ ఆ పిటిషన్‌లో పేర్కొంది. ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. తీహార్ జైల్లోనే కవితను సీబీఐ అధికారులు ప్రశ్నించనున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । ఏప్రిల్ । 6 । 2024


# జగనన్న పాలనలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి ప్రతీకలు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

**ఎటపాక, ఏప్రిల్ 05 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ 55 నెలల పాలనలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి గిరిజన ప్రాంతాలు ప్రతీకలుగా నిలిచాయని రంపచోడవరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు.ఎటపాక మండలంలో వినయకపురం,శుద్ధ గుప్ప,చినబండిరేవు, విస్సాపురం,మాధవరావుపేట, పట్టుచీర, కన్నాపురం, లక్ష్మీపురం గన్నవరం గ్రామలలోఎన్నికల ప్రచారంలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ అరకు పార్లమెంట్ సభ్యులుగా తనూజరాణికి, ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి అయినా నాకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. దానికోసం శ్రేణులంతా ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ఈ ఐదేళ్లపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపిన ఏకైక పార్టీ వైఎస్ఆర్సిపి, ఆ పార్టీ నాయకులు మాత్రమేనని ఆమె తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేసే దిశగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సచివాలయాలను, వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. పార్టీ కూడా బలోపేతం అయ్యే దిశగా



సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను తీసుకువచ్చిందని చెప్పారు.

ఎలక్షన్ పోల్ మేనేజ్మెంట్ మనల్ని గెలుపు దిశగా అడుగులు వేయిస్తుందని పేర్కొన్నారు. పోల్ మేనేజ్మెంట్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని సూచించారు, గెలుస్తామనే దిమను పక్కనపెట్టి అత్యధిక మెజార్టీ సాధించేదిగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఏటపాక మండల కన్వీనర్, ఎంపీపీ ,జడ్పిటిసి ,వైస్ ఎంపీపీలు,సర్పంచులు సొసైటీ ప్రెసిడెంట్, వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ కోఆప్షన్ నెంబర్, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు గృహసారదులు, ఎక్స్ సర్పంచ్లు ఎక్స్ ఎంపిటిసిలు,ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా లకే స్వాతి నియామకం

**పాడేరు, ఏప్రిల్ 5 (పీపుల్స్ మోటివేషన్):-**



మండలం లగిసపల్లి పంచాయతీ లగిసపల్లి గ్రామ నివాసి శ్రీమతి లకే స్వాతి బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా సభ్యురాలు గా నియామకం చేసినట్టు శుక్రవారం ఆమె ప్రకటన లో తెలిపారు. ఈ మేరకు అరకు పార్లమెంట్ ఇంచార్జి నుంచి ప్రకటన చేసినట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పత్రికలలో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదువుకున్న తనకు బీజేపీ పార్టీలో ప్రజలు కు సేవా చెయ్యడానికి బీజేపీ అధిష్టానం తనకు అవకాశాలు ఇవ్విడం చాలా సంతోషంగా ఉందని నాకు బీజేపీ లో అవకాశం ఇచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు కు,జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రజా పరిపాలన చూసి తాను బీజేపీలో చేరానని భారత దేశం అభివృద్ధి పథంలో నేడు ఉండడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన పై ప్రపంచ దేశాల సైతం భారత దేశానికి నేడు మద్దతు ఇస్తున్నాయి అని ఆమె అన్నారు,భారత దేశంలో అత్యున్నత స్థాయి పదవి రాష్ట్రపతి గా ఒక గిరిజన మహిళ కూ ఇవ్వడం మనదేశంలో మహిళలు ప్రధాన మంత్రి కి మరోసారి ప్రధానిని చెయ్యడానికి మద్దతు రాబోయే ఎన్నికల్లో బీజేపీ కి అరకు పార్లమెంట్,పాడేరు, అరకు వేలి అసెంబ్లీలో ప్రతీ గిరిజన మహిళలు కమలం గుర్తుకు వోటు వేయాలని ఆమె కోరారు.

## మహనీయుల జయంతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వాహణ

**బూర్గంపహాడు, ఏప్రిల్ 5 (పీపుల్స్ మోటివేషన్):-**

మహనీయుల జయంతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు బూర్గంపాడు మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు మాజీ ఉప ప్రధాని, స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించినారు. ఈ జయంతి వేడుకల్లో పలువురు కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి పూలతో ఘనమైన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ కే వి రమణ మరియు గౌరవ అధ్యక్షులు భూపల్లి నరసింహారావు మాట్లాడుతూ అణిచివేయబడిన వర్గాల రాజ్యాంగ హక్కుల కొరకై అంకితభావంతో పోరాడిన స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని, వారి సేవలను స్మరించుకుంటూ భవిష్యత్తులో వారి స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ జయంతి వేడుకలో పాల్గొన్న మహనీయుల జయంతి మహోత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు భూపల్లి నరసింహారావు కన్వీనర్ కే వి రమణ, మంద నాగరాజు మాజీ ఎంపీటీసీ, జర్నలిస్టు శ్రీనివాస చారి, ఇరుగు ఈశ్వరరావు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, గాడిద దామోదర్, కేసుపాక రమేష్ , అయ్యోరి శ్రీహరి, ఇసంపల్లి నరహరి , బండ్ల వెంకటేశ్వర్లు, కేసుపాక రాంబాబు, మందా సంపత్, రాయల బతకయ్య, మంద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్‌తోనే రైతులకు స్వర్ణయుగం

**మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్**

**మహబూబాబాద్, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

కేసీఆర్‌తోనే రైతులకు స్వర్ణయుగం అని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గడిచిన పదేళ్లలో కేసీఆర్ రైతును రాజు చేశారని, వ్యవసాయం పండుగ చేశారన్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు రైతు బంధు, సమయానికి రైతులకు విత్తనాలు ఎరువులు అందించారని చెప్పారు. మే, జూన్ నెలల్లో 45, 50 అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు కూడా ప్రజలు ఎవరూ బిందెలు పట్టుకుని రాలేదని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రైతులకు కరువు తెచ్చిందని పేర్కొన్నారు. రాజకీయాలు ఎన్నికలు ఉన్నపుడే మాత్రమే చేయాలని, రైతుల జీవితాలతో కాంగ్రెస్ పార్టీ ఆడుకుంటోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం 2000 మంది రైతులతో డోర్నకల్ నియోజకవర్గ కేంద్రంలో ఒక రోజు దీక్ష చేయనున్నట్లు తెలిపారు. ఈ దీక్షలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరని కూన శ్రీశైలం గౌడ్

**కండువా కప్పి ఆహ్వానించిన దీపాదాస్ మున్షీ**

**హైదరాబాద్, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

గ్రేటర్ హైదరాబాద్‌లో పుంజుకోవాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ కీలక నేతలను పార్టీలోకి చేర్చుకోవడంపై దృష్టి సారించింది. ఈ క్రమంలోనే బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సిఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ సమక్షంలో పార్టీలో చేరారు. కూన శ్రీశైలం గౌడ్‌కు దీపాదాస్ మున్షీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలు మైనంపల్లి హన్మంతరావు, పట్నం మహేందర్ రెడ్డి తదితరులు కూన శ్రీశైలం ఇంటికి వెళ్లి పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానించిన విషయం తెలిసిందే. 1992 నుంచి యూత్ కాంగ్రెస్‌లో ఉన్న ఆయన 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున కుత్బుల్లాపూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2021లో బిజెపిలో చేరి 2023లో కుత్బుల్లాపూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ టికెట్ ఆశించిన కూన శ్రీశైలంకు పార్టీ మొండి చేయి చూపింది. దీంతో ఆయన కొద్ది రోజులుగా పార్టీపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్ కార్యాచరణపై తన అనుచరులతో సమావేశం నిర్వహించిన ఆయన ఇవాళ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా, రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో కనీసం 14 స్థానాల్లోనైనా విజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ యోచిస్తోంది.

## షాడో సిఎంగా కెటిఆర్ అధికార దుర్వినయోగం

**తప్పుచేయకుంటే భుజాలు ఎందుకు తుడుముకుంటున్నారు**

**ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

కెటిఆర్ తప్పు చేయకపోతే గుమ్మడికాయ దొంగలాగ ఎందుకు భుజాలు తడుముకుంటున్నారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ షాడో సిఎంగా పని చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ రాజకీయాలకు వాడుకున్నారని ఆయన మండిపడ్డారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన బిఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చిన్న సమస్య అని ఎందుకు అంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా రంగం వారి ఫోన్లు, సొంత పార్టీ ఎమ్మెల్యేల ఫోన్లు, ప్రత్యర్థుల ఫోన్‌లు ట్యాప్ చేశారని ఆయన మండిపడ్డారు. భద్రతకు ఉపయోగించాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను బిఆర్ఎస్ వాళ్లు రాజకీయ లబ్ది కోసం వాడుకొని ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారని, తప్పు చేసిన వారు కటకటాల్లోకి వెళ్తారని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్ నిజమని, విచారణలో అన్నీ తెలుతాయన్నారు. కెటిఆర్ తొందర పడుతున్నారన్నారు. ఐపిఎల్ టికెట్లు బ్లాక్‌లో అమ్ముతున్నారని, ఈ విషయాన్ని సిఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరతామన్నారు. తుక్కుగూడ సభకు యువత, నిరుద్యోగులు, యువత తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను తెలంగాణలో క్షేత్ర స్థాయికి ఎన్ఎస్‌యూఐ తీసుకువెళు _ందన్నారు. ఈనె 8వ తేదీ నుంచి నియోజక వర్గ స్థాయి సభలు ప్రారంభమవుతాయన్నారు. ప్రతిరోజు రెండు నియోజక వర్గాల్లో సభలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలు, ఇండియా కూటమి అధికారంలోకి వచ్చాక ఏం చేయబోతుందన్నది వివరిస్తామన్నారు.

## మహనీయుల బాటలో పయనిద్దాం... ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, ఏప్రిల్ 5 (పీపుల్స్ మోటివేషన్):-**

భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియర్ వహించగా, మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు ల ఆధ్వర్యంలో డాక్టర్ బాబుజి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల వెంకటరావు పాల్గొని ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈకార్యక్రమాన్ని ఉదేశించి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగజీవన్ రామ్ లు ఇద్దరు మనకు రెండు కళ్ళ లాంటి వారిని రాజ్యాంగం ద్వారా మనకు రావాల్సిన హక్కులను సాధించుకునేందుకు ఐక్యమత్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు ఐక్యంగా కలిసి పోరాటం చేయాలని అన్నారు. ఆనాటి సమాజంలో చదువుకు దూరమైదుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్ అని, ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రపంచ చరిత్రలోనే అత్యంత ధీర్ఘకాలిక పార్లమెంటేరియన్ గా చరిత్ర సృష్టించి ప్రజలందరిచే "బాబూజీ" అని ఆప్యాయంగా పిలిపించుకున్న సామాజిక ఉద్యమకారుడు స్వాతంత్ర సమరయోధుడు, సాంఘిక నాయ్యం కోసం నిరంతరం పోరాడిన ధీరుడు, జాతీయ రాజకీయ నేతగా విభిన్న శాఖల కేంద్ర మంత్రిగా, నెహ్రూ, ఇందిరాగాంధీ నుండి రాజీవ్ గాంధీ వరకు పలు తరాల రాజకీయ నేతలకు సహచరునిగా అర్ధ శతాబ్దం పాటు ఓటమి ఎరుగని పార్లమెంటేరియన్ గా ప్రపంచ రికార్డు సృష్టించిన బాబు జగ్జీవన్ రామ్ నేటి తరం దళితనేతలు, బహుజన నాయకులు, సామాజిక, రాజకీయ రంగంలో పని చేస్తున్న బలహీన వర్గాలకు చెందిన నాయకులు బాబూజీ జీవితం నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు ఈటే రాజేశ్వరరావు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోట దేవదానం, జిఎస్ శంకర్రావు, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అరికిల్ల తిరుపతిరావు, జిల్లా నాయకులు చాట్ల రవికుమార్,కేవీపీస్ జిల్లా నాయకులు తంబల్ల కృష్ణార్జునరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, ఇల్లందు నాగేంద్ర, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, నాయకులు కొప్పుల నాగమణి,కుమారి, తెలంగాణ మాదిగ దండోరా మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వలదాసి వెంకట నరమ్మ ,మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు ఇసంపల్లి ముత్యం,బొక్క పున్నమయ్య,రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో దంచికొడుతున్న ఎండలు

**43 డిగ్రీలు దాటుతున్న పగటి ఉష్ణోగ్రతలు**

**వచ్చే రెండు రోజులు జాగ్రత్త అని హెచ్చరిక**

**హైదరాబాద్, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటుతున్నాయి. ఎండ తీవ్రతకు జనం అల్లాడు తున్నారు. అనూహ్యంగా పెరిగిన ఉష్ణోగ్రతలు.. ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అడుగు తీసి బయట పెట్టాలంటే జంకుతున్నారు. శుక్రవారం నల్గొండ జిల్లాలోని ఇబ్రహీంపేటలో 43.5, కనగల్‌లో 43.4, మాడుగులపల్లిలో 43.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఏప్రిల్ మొదటి వారంలోనే 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు ముందుముందు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.తాజాగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో వచ్చే రెండురోజులు శని, ఆది వడగాలులు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అదే సమయంలో ఎండల తీవ్రత సైతం రెండు, మూడు డిగ్రీలు అధికంగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో ఎండలు 43 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయని.. ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటలకు ప్రజలు బయటకు రావొద్దని పేర్కొంది.. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే జాగ్రత్తలు తీసుకోవాలని.. ఆదివారం తర్వాత ఉష్ణోగ్రతలు కాస్త తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ వడగాలులు వీస్తాయని తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# జగన్ పాలనలో రాష్ట్రం విధ్వంసం













**గొడ్డలి గుర్తు పెట్టుకుంటే సరిపోతుంది**

**నరసాపురంలో ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు**

**భీమవరం,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):**

సీఎం జగన్ తన ఎన్నికల గుర్తుగా గొడ్డలిని పెట్టుకోవాలని తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎద్దేవా చేశారు. 5 ఏళ్ల జగన్ పాలనలో ఏమైనా సాధించారా అని ప్రశ్నించారు. యువకుల జీవితాలను అంధకారం చేశారని మండిపడ్డారు. ఆయన పాలనలో అన్ని వర్గాలు నాశనం అయ్యాయని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు నరసాపురంలో ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు పాల్గొని సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ రివర్స్ పాలనలో రాష్ట్రం రివర్స్ అయ్యిందని ధ్వజమెత్తారు. ఏ ప్రభుత్వం అయినా ఆదాయం పెంచి ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలన్నారు. గోదావరి అనగానే గుర్తుకొచ్చేది దేశానికి అన్నం పెట్టే అన్నదాత అని చెప్పారు. అటువంటి అన్నదాత ఈ రోజు ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్వా రంగాన్ని జగన్ సంక్షోభంలో పెట్టారని.. కరెంటు ఛార్జీలు పెంచారని విరుచుకుపడ్డారు. ఈ ఎన్నికల్లో ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అక్వా రంగానికి పూర్వవైభవం తీసుకువస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అక్వాకి యూనిట్‌కు రూ.1.50లకే కరెంట్ ఇస్తామన్నారు. అన్నదాతను ఆదుకుంటామని.. రైతును రాజును చేస్తామని చెప్పారు. రైతు నష్టపోతే ఆ దేశం బాగుపడదన్నారు. రాజకీయం అంటే వ్యాపారం కాదని సేవాభావం అన్న వ్యక్తి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అని చెప్పారు. వైసీపీ విముక్త రాష్ట్రంగా చేయాలనే నినాదంతో పవన్ ముందుకు వచ్చారని తెలిపారు. వైసీపీ ఫ్యాన్ అరిగిపోయిందని తిరిగే పరిస్థితి లేదని.. తిరగని ఫ్యాన్‌ను ముక్కలు ముక్కలుగా చేయాలని చంద్రబాబు సెటైర్లు గుప్పించారు. ఇదిలావుంటే చంద్రబాబును కలిసేందుకు ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు పాలకొల్లు చేరుకున్నారు. పూలపల్లి వద్ద సన్నిహితులతో రఘురామ సమాలోచనలు సాగిస్తున్నారు. మరో రెండు గంటల్లో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నానని స్పష్టం చేశారు. తెలుగుదేశం - జనసేన - బీజేపీ కూటమిలో అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ప్రకటించారు. తాను పోటీ చేసేది ఎమ్మెల్యే, ఎంపీగానో తెలీదని రఘురామ చెప్పారు.

## ఈసీకి ఎవరైనా ఫిర్యాదు చేయొచ్చు

- **రోజూ సాయంత్రం వేళల్లో అందుబాటులో ఉంటాం**
- **ఎపి ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా**

**అమరావతి, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను ఎవరైనా తమకే నేరుగా అందించవచ్చని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. సీఈవో కార్యాలయంలో ప్రతిరోజూ సాయంత్రం 4-5 గంటల మధ్య ఫిర్యాదులు, వినతులు స్వీకరిస్తామన్నారు. రాజకీయ పార్టీలు, వ్యక్తులు, సంస్థలు ఎవరైనా నేరుగా ఫిర్యాదు చేయొచ్చన్నారు. సెలవు రోజుల్లోనూ సీఈవో కార్యాయలం అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.47.5 కోట్ల విలువైన నగదు, మద్యం, వెండి, బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మీనా వెల్లడించారు. 5.13 లక్షల లీటర్ల మద్యం, పెద్దమొత్తంలో డ్రగ్స్ పట్టుబడినట్లు చెప్పారు. ఎన్నికల్లో పంచేందుకు తీసుకెళ్తున్న ఉచితాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు మీనా వెల్లడించారు. సీజర్లకు సంబంధించి 4337 కేసులు, కోడ్ ఉల్లంఘనలకు సంబంధించి 247 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 8,681 లైసెన్స్ కలగిన ఆయుధాలను ఆయా పోలీస్ స్టేషన్లలో జమ చేశారని మీనా పేర్కొన్నారు. శుక్రవారం నాడు వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాజకీయ పార్టీలు, సంఘాలు, ఎవరైనా ఎన్నికలకు సంబంధించిన విషయాలపై ఫిర్యాదులు నేరుగా సచివాలయంలో అందచేయాలని తెలిపారు. కార్యాలయ పని దినాలతో పాటు ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా ఫిర్యాదులు ఇవ్వవచ్చని వివరించారు. సమావేశాలు, ఇతర కారణాల వల్ల తాను కార్యాలయంలో అందుబాటులో లేకపోతే అదనపు ప్రధాన ఎన్నికల అధికారులకు, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదులు ఇవ్వవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీలు ఎప్పటికప్పుడు వారి దృష్టికి వచ్చిన ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదులు నేరుగా అందజేయవచ్చని అన్నారు. ప్రభుత్వ సెలవు దినాలలో కూడా ఫిర్యాదులను స్వీకరిస్తామని చెప్పారు. సెలవు దినాల్లో ఫిర్యాదు చేయాలంటే సచివాలయంలోని 5వ బ్లాకు (గ్రౌండ్ ఎ÷-లోర్ రూమ్ నెం.129) లో సంప్రదించాలని సీఈసీ ముఖేష్ కుమార్ మీనా సూచించారు.

## శాంతి స్వరూప్ కన్నుమూత

**తొలి తెలుగు న్యూస్ రీడర్‌గా ప్రఖ్యాతి**

**సిఎం రేవంత్, కెసిఆర్ సంతాపం**

**హైదరాబాద్, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ ఇక లేరు. హైదరాబాద్ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. రెండు రోజుల క్రితం శాంతిస్వరూప్ గుండెపోటుతో యశోదా ఆస్పత్రిలో చేరారు. శాంతిస్వరూప్ మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 1983 నవంబర్ 14న దూరదర్శన్ చానెల్‌లో శాంతి స్వరూప్ తెలుగులో తొలిసారి వార్తలు చదివారు. పదేండ్ల పాటు టెలీప్రాంప్టర్ లేకుండా పేపర్ చూసి వార్తలు ప్రజలకు వినిపించారు. తొలి తెలుగు న్యూస్ రీడర్‌గా చెరగని ముద్ర వేశారు. 2011లో పదవీ విరమణ చేసే వరకు శాంతి స్వరూప్ వార్తలు చదివారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును కూడా ఆయన అందుకున్నారు. శాంతిస్వరూప్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. తొలి తరం న్యూస్ రీడర్‌గా తెలుగు ప్రజలు అందరికీ సుపరిచితులైన శాంతి స్వరూప్ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. 1983 నుంచి న్యూస్ రీడర్‌గా శాంతి స్వరూప్ తనదైన ముద్ర వేసుకున్నారని రేవంత్ కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు దూరదర్శన్ ద్వారా ఆయన అందించిన సేవలు తెలుగు రాష్ట్రాల ప్రజలకు చిరస్మరణీయం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అని రేవంత్ పేర్కొన్నారు. దూరదర్శన్ న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ మృతిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. టీవీలో వార్తలను చదివే తొలితరం న్యూస్ రీడర్‌గా శాంతిస్వరూప్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందారని కేసీఆర్ తెలిపారు. మీడియా రంగంలో ఆయన తనదైన ముద్ర వేశారని గుర్తు చేశారు. శాంతిస్వరూప్ కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## శాంతిస్వరూప్ మృతి తీరని లోటు

**అమరావతి, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):**

తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ మృతి పట్ల టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుసంతాపం తెలిపారు. తొలి తెలుగు న్యూస్ రీడర్, యాంకర్, రచయిత శాంతి స్వరూప్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్విట్టర్ వేదికగా శాంతిస్వరూప్ మృతిపై టీడీపీ చీఫ్ సంతాపం ప్రకటించారు. 'తెలుగు దూరదర్శన్‌లో వార్తలు అనగానే మొదటగా గుర్తొచ్చేది శాంతి స్వరూప్. నేను ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మేమిద్దరం కలిసి 'ప్రజలతో ముఖ్యమంత్రి' అనే కార్యక్రమాన్ని ప్రతి సోమవారం చేసేవాళ్ళం. ఆరు సంవత్సరాల పాటు సాగిన ఈ కార్యక్రమంలో ప్రజలు నేరుగా తమ సమస్యలను చెప్పుకుని పరిష్కారం పొందేవారు. ఈ విధంగా మా అనుబంధం సుదీర్ఘమైనది. శాంతి స్వరూప్ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ... ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి' అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ మరణం తెలుగు ప్రజలకు తీరని లోటని ఏపీ టీడీపీ చీఫ్ అచ్చెన్నాయుడు అన్నారు. శాంతిస్వరూప్ వార్తలు చదివితే చదవినట్లుగా కాక.. చెప్పినట్లుగా ఉండేవన్నారు. దాదాపు 28 ఏళ్ల పాటు తెలుగు వార్తలను చదివి తెలుగు భాషకే వన్నె తెచ్చిన చిరస్మరణీయుడు శాంతిస్వరూప్ అని కొనియాడారు.

# ఐపిఎల్ టిక్కెట్ల బ్లాక్ దందా

- **హెచ్‌సిఎ తీరుపై దానం ఆగ్రహం**
- **సిఎంకు ఫిర్యాదు చేస్తానని వెల్లడి**

**హైదరాబాద్,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):**

ఐపీఎల్ టికెట్ల అమ్మకంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంహైదరాబాద్‌లో జరిగే మ్యాచ్‌లకు టికెట్స్ దొరకకపోవడం దారుణమన్నారు. ఐపీఎల్ టికెట్లు మొత్తం బ్లాక్ మార్కెట్ దందా జరుగుతోందన్నారు. వేలాది టికెట్లు బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఉప్పల్ స్టేడియం వద్ద బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. బ్లాక్ మార్కెట్ దందాపై ముఖ్యమంత్రి, స్పోర్ట్స్ మినిస్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తాను డీఎన్ఆర్ అకాడమీని నడుపుతున్నానని.. బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేసినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో టికెట్స్ దొరకకపోవడానికి ప్రధాన కారణం హెచ్‌సీఏ అని ఆరోపించారు. హెచ్‌సీఏ కాంప్లమెంటరీ పాస్ బ్లాక్‌లో అమ్ముతోందన్నారు. హెచ్‌సీఏ తీరుపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. హైదరాబాద్ సన్ రైజర్స్ మ్యాచ్‌లో హైదరాబాద్ క్రీడాకారుడు ఉండేలా చూడాలన్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ కూడా హైదరాబాద్ క్రీడాకారులు లేకపోవడం దారుణమన్నారు. కిరణ్, సన్ రైజర్స్ ఫ్రాంచజీ మొత్తంపై చర్యలు తీసుకోవాలన్నారు. 10 నిముషాల్లో 45 వేల టికెట్స్ ఎలా అమ్ముడుపోతాయని ప్రశ్నించారు. టికెట్స్ అమ్మకాలు పారదర్శకంగా జరగాలని సూచించారు. వచ్చే మ్యాచ్‌లలో బ్లాక్ టికెట్స్ దందా జరగకుండా చూడాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. చెన్నైలో కూడా టిక్కెట్లు బ్లాకులో అమ్ముతున్నారని మండిపడ్డారు. వేయిరూపాయల టిక్కెట్ పదివేలకు అమ్ముతున్నారని అన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । ఏప్రిల్ । 6 । 2024
జనరల్ న్యూస్


# రైతులు ధైర్యంగా ఉండాలి






- ఎండిన పంటపొలాలు పరిశీలించిన కెసిఆర్

కరీంనగర్, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):

రైతులు ధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు రైతన్నలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా రూరల్ మండలం ముగ్ధుంపూర్‌లో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాలకు నీటి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు గులాబీ దళపతి ముందు సమస్యలు ఏకరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందవుతుందని తెలిపారు. గత సంవత్సరం నీరు సంవృద్ధిగా ఉండేదని.. వరి కోత కోసేందుకు ఇబ్బందయ్యేదని పేర్కొన్నారు. ఇప్పుడు పొలమంతా ఎండిపోయింది.. ఒకసారి వాగులోకి నీళ్లిస్తే రైతులందరు బతుకుదురని చెప్పారు. మంచినీళ్లకు కూడా గోసవుతుందని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పోయిన సంవత్సరం మండుటెండల్లో కూడా చెక్‌డ్యామ్‌లు మత్తడి పోశాయని.. ఈ సంవత్సరం చుక్కా లేకుండా అడుగంటిపోయాయని మరో రైతు తెలిపారు. స్పందించిన కేసీఆర్ రైతులకు బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. రైతులు ధైర్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. రైతులకు బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని తెలిపారు.

# అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయాయి

- కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారు
- ఇక మరోమారు ఓటేసే ధైర్యం ప్రజలు చేయరు
- బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- పార్టీ నేతల సమావేశంలో హరీష్ రావు

మెదక్, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):

తెలంగాణ ప్రజల పరిస్థితి అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయినట్లయ్యిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి అభ్యర్థికి మద్దతుగా మెదక్ నియోజకవర్గం పాపన్నపేటలో బీఆర్ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హామీలు నమ్మి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేశారన్నారు. ఒకసారి మోసపోయారు.. మళ్లీమళ్లీ మోసపోతారారా అని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఎంపీగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నమ్మి ఓటేస్తే కాంగ్రెస్ వాళ్లు నట్టేట ముంచారన్నారు. డిసెంబర్ 9న రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. ఇప్పటికీ దిక్కలేదని, అప్పు కట్టాలని రైతులకు బ్యాంకులు నోటీసులు ఇస్తున్నాయని గుర్తు చేశారు. రూ.2లక్షలు రుణమాఫీ కానివాళ్లు బీఆర్ఎస్‌కు ఓటెయ్యాలని కోరారు. ధాన్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ఇవ్వలేదని, పక్కపార్టీ వాళ్ల ఇండ్ల చుట్టు రేవంత్‌రెడ్డి తిరుగుతున్నడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి రైతులను గాలికి వదిలేసిండని.. వందరోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో చురుకు పెడితేనే కాంగ్రెస్ దారికొస్తుందన్నారు. మేం రైతుబంధు ఇస్తామంటే ఎన్నికల కమిషన్‌కు కంప్లయింట్ చేసి ఆపిందని.. రైతుబంధు దుక్కికో.. నాటుకో ఉపయోగపడే డబ్బులు పంట కోతకొచ్చినా రైతుబంధు రాలేదన్నారు. రైతుబంధు కోసం మేం ఉంచిన డబ్బులు కాంగ్రెస్ కాంట్రాక్టర్లకు ఇచ్చిందని.. కాంగ్రెస్ పాలనలో కరెంటు మోటర్లు కాలిపోతున్నాయని తెలిపారు. రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మోసం చేసిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడంటే అప్పుడు నీళ్లిచ్చామని.. రెండు పంటలు పండించుకునేలా కేసీఆర్ నీళ్లిచ్చారన్నారు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో 200 మంది రైతుల ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో నీళ్లు తగ్గి కన్నీళ్లు పెరిగినయన్నారు. రూ.4వేలు పెన్షన్ ఇచ్చే వరకు రేవంత్‌కు అవ్వాతాతల కాళ్లు వత్తాలన్నారు. జనవరి నెల పెన్షన్ రేవంత్ సర్కారు ఎగ్గొట్టిందని.. అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయినట్లయ్యిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని.. కాంగ్రెస్‌కు ఓటేస్తే వాళ్ల అబద్ధాలను ఆమోదించినట్లేనన్నారు. ఆడబిడ్డల ఖాతాల్లో ప్రతినెలా రూ.2500 వేస్తామని రేవంత్ మోసం చేశారని.. కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీలు అమలు చేస్తారని చెప్పారు. కల్యాణలక్ష్మి లక్షకు తోడు తులం బంగారం ఇస్తానని, నిరుద్యోగ యువతకు నెలకు రూ.4వేలు ఇస్తామని రేవంత్ మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పలేదని అసెంబ్లీలో మంత్రి భట్టి అబద్దాలాడరన్నారు. కేసీఆర్ ఇచ్చిన 30వేల ఉద్యోగాలకు రేవంత్ నియామకపత్రాలు ఇచ్చారన్నారు. చదువుకునే అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తామని మోసం చేశారని.. ఇన్ని మోసాలు చూసినంక కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటేస్తారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చే వరకు వెంటాడుతామన్నారు. దుబ్బాక ప్రజలను బీజేపీ రఘునందన్‌రావు మోసం చేశారన్నారు. రఘునందన్‌రావుని దుబ్బాక ప్రజలు బండకేసి కొట్టారన్నారు. పదేళ్లలో సామాన్యులకు బీజేపీ చేసిందేమీ లేదన్నారు. బీజేపీ పాలనలో పెట్రోల్, డీజిల్, అన్నిరకాల వస్తువుల ధరలు పెరిగాయని.. రాముడి పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

- రెపో రేటును 6.5 శాతంగా కొనసాగింపు
- ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడి

ముంబై, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):

భారతీయ రిజర్వ్ బ్యాంకు కీలక వడ్డీ రేట్లను ప్రకటించింది. ఏడవసారి కూడా రెపో రేటును మార్చలేదు. రెపో రేటును 6.5 శాతంగా కొనసాగిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. రెపో రేటు యథాతథంగా ఉంచేందుకు ద్రవ్య పరపతి కమిటీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఆర్థికవృద్ధి గాడిలో పడిందన్నారు. అన్ని అంచనాలను దాటి వేస్తున్నామన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ద్రవ్యోల్బణం 5.1 శాతంగా ఉందన్నారు. డిసెంబర్ 5.7 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం రెండు నెలల్లోనే 5.1 శాతానికి తగ్గినట్లు ఆయన చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తీసుకువచ్చే ప్రక్రియలు కొనసాగుతున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. జీడీపీ అంచనాల గురించి కూడా శక్తికాంత్ దాస్ కీలక ప్రకటన చేశారు. 2024-25 సంవత్సరానికి చెందిన జీడీపీ వృద్ధి రేటు 7 శాతంగా ఉంటుందని ఆయన అంచనా వేశారు. రిస్కలన్నీ ప్రస్తుతం సమతుల్యంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ బాండ్లు లేదా సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టడం మరింత సులువు కానుంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కొత్తగా ఓ మొబైల్ యాప్ అందుబాటులోకి రాబోతోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో దీన్ని తీసుకురాబోతోంది. ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడుల కోసం ఆర్‌బీఐ రిటైల్ డైరెక్ట్ స్కీమ్‌ను 2021 నవంబర్‌లో ప్రారంభించింది. ఆర్‌బీఐ డైరెక్ట్ పోర్టల్ ద్వారా ప్రస్తుతం ప్రైమరీ, సెకండరీ మార్కెట్ ప్రభుత్వ సెక్యూరిటీల్లో మదుపు చేయొచ్చు. రిటైల్ ఇన్వెస్టర్లు వేలంలో ఈ సెక్యూరిటీలను అమ్మడం/కొనడం చేయొచ్చు. ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడులను మరింత సులభతరం చేయాలన్న ఉద్దేశంలో రిటైల్ డైరెక్ట్ పోర్టల్‌కు సంబంధించిన మొబైల్ అప్లికేషన్‌ను తీసుకురానున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. పరపతి విధాన నిర్ణయాల వెల్లడి సందర్భంగా ఈ విషయాన్ని తెలియజేశారు. యాప్ సిద్ధమవుతోందని, త్వరలోనే అందుబాటులోకి రానుందని చెప్పారు. ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ నుంచి రూ.14.13 లక్షల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో తొలి అర్ధభాగంలోనే రూ.7.5 లక్షల కోట్లు సేకరించాలనుకుంటోంది. మరోవైపు సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ వినియోగాన్ని మరింత విస్తృత పరచాలన్న ఉద్దేశంతో ఆర్‌బీఐ మరో నిర్ణయం తీసుకుంది. నాన్ బ్యాంక్ పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్లూ డిజిటల్ కరెన్సీ వాలెట్‌ను అందించే సదుపాయం తీసుకొస్తోంది. ప్రస్తుతం రిటైల్, హోల్‌సేల్ విభాగంలో బ్యాంకులు పైలట్ ప్రాజెక్టుగా ఈ సేవలను అందిస్తున్నాయి. సీబీడీసీ- రిటైల్ వినియోగాన్ని మరింత పెంచాలన్న ఉద్దేశంతో నాన్ బ్యాంక్ పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్లు కూడా సీబీడీసీ వాలెట్లను అందించనున్నాయని శక్తికాంత దాస్ తెలిపారు. ఇందుకు అవసరమైన మార్పులు చేయబోతున్నట్లు చెప్పారు. భారతదేశ విదేశీ మారక నిల్వలు రికార్డు స్థాయిలో 645.6 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి, 29 మార్చిన ఈ రికార్డ్ సాధ్యమైంది. కొంతకాలం క్రితం, మన దేశంలోని విదేశీ మారక ద్రవ్య నిల్వల గురించి ఆందోళనలు ఉన్నాయి. అయితే ఆర్‌బీఐ ఈ సమస్యపై నిశితంగా దృష్టి పెట్టి పరిష్కరించింది. కేంద్ర బ్యాంక్‌పై ఉన్న విశ్వాసాన్ని కొనసాగించింది.

## ఇండియా కూటమిదే ఘన విజయం

- ప్రధాని ఎవరన్నది ఫలితాల తరవాతే నిర్ణయం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్5(పీపుల్స్ మోటివేషన్):


అందరి అంచనాలు తప్పుతాయని, ఇండియా కూటమి గన విజయం సాధిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని ఎవరన్నది కూటమి నేతలు నిర్ణయిస్తారని అన్నారు. మీడియా ప్రచారం చేస్తున్నట్లుగా బిజెపి గెలుపు అసాధ్యమని అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయాలనుకుంటున్న శక్తులకు, వాటిని పరిరక్షించేందుకు నడుం బిగించిన శక్తులకు మధ్య జరుగుతున్న పోరాటమే 2024 లోక్‌సభ ఎన్నికలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల తర్వాతే 'ఇండియా' కూటమి ప్రధానమంత్రి అభ్యర్థి ఎంపిక ఉంటుందని చెప్పారు. శుక్రవారంనాడిక్కడ పార్టీ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన అనంతరం రాహల్ మాట్లాడుతూ, మీడియా ప్రచారం చేస్తున్నట్టు కాకుండా చాలా పోటీపోటీగా ఈ ఎన్నికలు ఉండనున్నాయని, ఎన్నికల్లో ఇండియా' కూటమి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2004లోనూ 'ఇండియా షైనింగ్' అంటూ బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రచారం చేశారని, అయితే అప్పటి ఎన్నికల్లో ఎవరు గెలిచారో అందరికీ తెలిసిందేనని, బీజేపీ ఓటమి చవిచూస్తే ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. సైద్దాంతిక పరమైన ఎన్నికలు గానే 'ఇండియా' కూటమి ఈసారి ఎన్నికల బరిలోకి దిగుతోందని, ఎన్నికల తర్వాతే ప్రధానమంత్రి అభ్యర్థి ఎంపిక ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో పలు కీలకాంశాలు చోటుచేసుకున్నాయి. 'పాంచ్ న్యాయ్' సూత్రం ఆధారంగా ఒక్కోన్యాయ్ కింద ఐదు హామీలు చొప్పున మొత్తం 25 హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. రైతు న్యాయం, మహిళా న్యాయం, యువత న్యాయం, కార్మిక న్యాయం, భాగస్వామ్య న్యాయం వంటి ఐదు న్యాయ్‌లు ఇందులో ఉన్నాయి. పేద మహిళలకు ఏటా లక్ష రూపాయలు, కేంద్ర ప్రభుత్వ కొత్త ఉద్యోగాల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్లు, కులగణన నిర్వహించడం, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని రద్దు చేయడం, రైతులకు కనీస మద్దతు ధర, రుణమాఫీ కమిషన్ ఏర్పాటు, కార్మికులకు ఆరోగ్యంపై హక్కుల కల్పన వంటి హామీలు ఇందులో ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19తో మొదలై ఏడు విడతల్లో పూర్తి కానున్నాయి.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# ప్రభాస్‌తో దిశాపటాని సెల్ఫీ



## పాన్ ఇండియా స్టార్ ప్రభాస్

కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. కాగా ఇటీవల చిత్ర యూనిట్.. ప్రభాస్ అండ్ దిశా పటానీపై ఒక సాంగ్ చిత్రీకరణకోసం ఇటలీ వెళ్లారు. ఇటలీలోని ఓ ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే రొమాంటిక్ సాంగ్ తెరకెక్కిస్తున్నారు. ఇక ఆ షూటింగ్ సెట్స్ నుంచి మూవీ టీం, టెక్నికల్ వర్కింగ్ ఫోటోలు కొన్ని వచ్చి ఇప్పటికే వైరల్ అయ్యాయి. అయితే ఈ పాటకు సంబంధించి షూటింగ్ కంప్లీట్ అయ్యినట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి తాజాగా ఆ షూటింగ్ లోకేషన్‌లో ఉన్న ఫొటోలను దిశా దిశాపటానీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇక ఈ ఫొటోలలో ప్రభాస్‌లో సెల్ఫీ కూడా దిగింది దిశాపటానీ. దీనితో పాటు ఇటలీలోని అందమైన లోకేషన్ ఫొటోలను తన ఇన్‌స్టాలో పంచుకుంది ఈ భామ. కాగా ప్రస్తుతం ఈ సెల్ఫీ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది.

# రష్మిక మందన్నా బర్త్‌డే

### పుష్ప-2 నుంచి లుక్ విడుదల


యానిమల్ సినిమాతో నేషనల్ వైడ్‌గా స్టార్ స్టేటస్ దక్కించుకున్న కన్నడ కస్తూరి మన రష్మిక మందన్నా జన్మదినం సందర్భంగా హ్యాపీ బర్త్ డే రష్మిక పేరుతో మారు మ్రోగుతోంది. ఈ క్రమంలో పుష్ప-2లో ఆమె లెక్ విడుదల చేశారు. చాలా గంభీరంగా ఉన్న ఆమె లెక్ ఆకట్టుకుంటోంది. అంతేకాకుండా ఆమె అప్ కమింగ్ సినిమాలకు సంబంధించిన కొత్త అప్డేట్‌లతో సోషల్ మీడియా బద్దలు అవుతుంది. అమె నటిస్తోన్న తెలుగు చిత్రాలకు చెందిన ఫస్ట్‌లుక్‌లు రిలీజ్ చేస్తూ ఆయా చిత్రాల టీమ్స్ రష్మిక జన్మదినాన్ని మరింత క్రేజ్‌గా మార్చేశాయి. ఈ క్రమంలో ఇప్పటికే ష్మిక మందన్నా నటిస్తోన్న మూడు పాన్ ఇండియా చిత్రాలు పుష్ప 2 ది రూల్ నుంచి శ్రీవల్లి లుక్‌ను రిలీజ్ చేయగా, ఆ తర్వాత ది గీతా ఆర్ట్స్ వారి గర్ల్ ఫ్రెండ్ నాగార్జున, ధనుష్‌లతో నటిస్తోన్న కుబేరా చిత్రాల నుంచి కూడా పోస్టర్లు రిలీజ్ చేసి ప్రత్యేకంగా జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. దీంతో సోషల్ మీడియాలో ఈరోజు రష్మిక నామ జపం జరుపుతుండగా.. సామాజిక మాధ్యాల్లో రష్మిక పేరు ప్రథమ స్థానంలో ట్రెండింగ్ అవుతోంది. ఫ్యాన్స్, సెలబ్రిటీల నుంచి శు భాకాంక్షలు వెల్లువలా వస్తున్నాయి.




# పాత సినిమాలకు కొత్త అతుకులు

అంతగా కనెక్ట్ కాలేకపోయిన ఫ్యామిలీస్టార్

విజయ్ దేవరకొండకి ఒక పెద్ద బ్రేక్ వచ్చి చాలా సంవత్సరాలు అవుతోంది. అటువంటి సమయంలో ఇప్పుడు ఈ 'ది ఫామిలీ స్టార్' సినిమా విడుదలైంది. దీనికి పరశురామ్ దర్శకుడు, మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటించింది. దిల్ రాజు, శిరీష్ సోదరులు నిర్మాతలు. గోపి సుందర్ సంగీతం అందించారు. ఈ సినిమా శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యింది. గోవర్ధన్ (విజయ్ దేవరకొండ) ఒక మధ్యతరగతి కుటుంబంలో ఆఖరివాడు. ఇద్దరు అన్నయ్యలు, వదినలు, వాళ్ళ పిల్లలు, బామ్మ, ఇలా ఒక మధ్యతరగతి కుటుంబంలో చిన్నవాడైన గోవర్ధన్ కుటుంబాన్ని తన భుజస్కంధాలపై నడిపిస్తూ వుంటారు. ఎప్పుడూ ఎక్కడ అదా చెయ్యాలి, ఎలా డబ్బులు అదా చేయొచ్చు అని చూస్తూ ఉంటాడు. ఒక అన్నయ్య ఎప్పుడూ తాగుతూ మద్యం నడిపే దుకాణదారుడితో గొడవపడుతూ ఉంటాడు. అన్నయ్య పిల్లల స్కూల్ ఫీజులు, వాళ్ళ అవసరాలు అన్నీ గోవర్ధన్ చూసుకుంటూ సంపాదనలో అన్నీ జాగ్రతగా ఖర్చు పెడుతూ ఉంటాడు. అలాగే తన కుటుంబసభ్యులని ఎవరైనా ఏమైనా అన్నా ఊరుకునే మనస్తత్వం కూడా కాదు గోవర్ధన్ ది, ఎదురుతిరిగి తగిన బుద్ధి చెపుతూ వుంటాడు. అలాంటి సమయంలో ఆ ఇంట్లోకి వస్తుంది ఇందు (మృణాల్ ఠాకూర్) అనే అమ్మాయి. గోవర్ధన్ ఉంటున్న ఇంట్లోనే మేడ మీద ఒక గది ఖాళీగా ఉంటే అద్దెకి దిగుతుంది. గోవర్ధన్ మొదట్లో ఆమెని వ్యతికేరించినా, మెల్లగా ఆమె చేస్తున్న పనులు నచ్చి ఆమెతో ప్రేమలో పడతాడు, పెళ్లి కూడా చేసుకుందాం అనుకుంటాడు. అదే సమయంలో ఆమె గోవర్ధన్ మీద ఒక థీసిస్ రాస్తుంది, అది తను చేసే మధ్యతరగతి కుటుంబం గురించిన రీసెర్చ్ అని యూనివర్సిటీ లో సబ్మిట్ చేస్తుంది. అందులో గోవర్ధన్ మధ్యతరగతి కుటుంబం గురించిన వివరాలు అన్నీ ఉంటాయి. గోవర్ధన్ ఆ పుస్తకం చదివి తన కుటుంబాన్ని మొత్తం రోడ్డుమీదకు ఇందు తీసుకువచ్చిందని, ఆమెని అసహ్యించుకుంటాడు. మధ్య తరగతి కుటుంబం అంటే పస్తులుండే కుటుంబం కాదని, తలుచు కుంటే మేము కూడా సంపన్నులం కాగలమని చూపిస్తాడు. వెంటనే తనకి ఇంతకు ముందు ఆఫర్ ఇస్తామన్న ఒక పెద్ద వ్యాపారవేత్త (జగపతి బాబు) దగ్గరికి వెళ్లి తాను ఇప్పుడు ఆ జాబ్ తీసుకుంటానని ప్రాధేయపడితే అతను గోవర్ధన్ కి ఆ జాబ్ ఇస్తాడు, అలాగే రెండు సంవత్సరాల జీతం అడిగితే అది కూడా ముందే ఇస్తాడు. తాను మధ్యతరగతి కుటుంబం కాదని, ధనవంతుల కుటుంబం అని ఇందుకు చెప్తాడు, ఆమె మీద ద్వేషం పెంచుకుంటాడు. ఇంతకీ ఈ ఇందు అనే అమ్మాయి ఎవరు? ఆమె నిజంగానే గోవర్ధన్ మధ్యతరగతి కుటుంబాన్ని వీధిలోకి లాగడం కోసమే థీసిస్ రాసిందా? ఆ వ్యాపారవేత్త గోవర్ధన్ అడగగానే వుద్యోగం, జీతం ఇచ్చి ఎందుకు పెట్టుకున్నాడు? గోవర్ధన్, ఇందు మళ్ళీ కలిసారా? వాళ్ళు పెళ్లిచేసుకున్నారా? తరువాత ఏమైంది, గోవర్ధన్ జీవితం ఎటువంటి మలుపులు తిరిగాయన్నదే 'ది ఫామిలీ స్టార్' సినిమా కథ. దర్శకుడు పరశు రామ్ మంచి రచయిత. అతని ముందు సినిమాలు చూస్తే అవన్నీ అర్థం అవుతాయి. అతను, విజయ్ దేవరకొండ కాంబినేషన్ లో ఇంతకు ముందు వచ్చిన 'గీత గోవిందం' చాలా పెద్ద హిట్ అయిన సినిమా. ఇప్పుడు మళ్ళీ ఈ ఇద్దరూ ఒకటై ఈ 'ది ఫ్యామిలీ స్టార్' సినిమాతో రావటంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి. స్వతహాగా సమాజం, కుటుంబ విలువలు ఇలాంటి వాటి గురించి పరశురామ్ ఇంతకు ముందు సినిమాలలో



బాగా చెప్పగలిగాడు, ఈ 'ది ఫ్యామిలీ స్టార్' కూడా మధ్యతరగతి కుటుంబానికి చెందిన కథ అని ముందుగా చెప్పడంతో కొంచెం ఆసక్తి పెరిగింది. మధ్య తరగతి కుటుంబంలోకి ఒక ధనవంతురాలు/ ధనవంతుడు సాధారణ మనిషిలా వచ్చి ఆ కుటుంబలో ఒక సభ్యుడిగా మారిపోయి, ఆ కుటుంబాన్ని వాళ్ళకి తెలియకుండా ఆదుకుంటూ ఉండటం, ఆ తరువాత ఒక చిన్న సంఘటనతో వాళ్ళిద్దరిమధ్య తేడాలు రావటం మళ్ళీ కలుసుకోవటం. ఇలాంటి సినిమాలు చాలానే వచ్చాయి, ఇక్కడ పరశురామ్ కూడా అలాంటి ఒక పాత కథనే ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునికంగా చెప్పాలని అనుకున్నాడు. ఇందు అనే అమ్మాయి ఆ ఇంట్లోకి రావటం, ఆమెతో గోవర్ధన్ ప్రేమలో పడటం, ఆమె ఈ కుటుంబం గురించి రీసెర్చ్ చేసి థీసిస్ రాయటం, వాళ్ళిద్దరి మధ్యలో మళ్ళీ చిన్న తేడాలు రావటం వరకు బాగానే వుంది. అయితే ఇక్కడే పరశురామ్ కొంచెం కథ మీద దృష్టి పెట్టలేదు అనిపిస్తోంది. ఎందుకంటే రెండో సగం మొదట్లో వచ్చే ఈ అమెరికా సన్నివేశాలన్నీ ప్రేక్షకుడికి చాలా బోర్ ఫీలవటమే కాకుండా, అవన్నీ వేరే కథలా అనిపిస్తుంది. రెండో సగం అంతా దానిపైనే ఉండటం అదీ సాగదీసినట్టుగా అనిపిస్తుంది. సినిమాకి ఆయువుపట్టు అయిన పతాక సన్నివేశం కూడా దర్శకుడు అంత బాగా తీయలేదు అన్నట్టుగా అనిపిస్తుంది. ఇక నటీనటుల విషయానికి వస్తే విజయ్ దేవరకొండ మధ్యతరగతి కుటుంబంలో బాధ్యతలు మోసే అబ్బాయిగా చాలా బాగా చేసాడు. 'గీత గోవిందం' సినిమా తరువాత అటువంటి పాత్రలాగే ఇది కూడా కొంచెం వుంది అనిపిస్తుంది. విజయ్ మంచి ప్రతిభ గల నటుడు తనకిచ్చిన పాత్రల్లో ఇమిడిపోతాడు, ఇందులో కూడా అలానే గోవర్ధన్ పాత్రలో ఇమిడిపోయాడు. కానీ కథ బలంగా లేనప్పుడు అతనుమాత్రం ఏమి చేస్తాడు. ఇక మృణాల్ ఠాకూర్ పాత్ర అంత బలంగా లేదు, అదీ కాకుండా విజయ్, మృణాల్ మధ్య ఆ కెమిస్ట్రీ అంతగా వర్కవుట్ కాలేదు అనిపిస్తుంది. రెండో సగంలో వెన్నెల కిశోర్ వస్తాడు, అతని కామెడీ చూసి చూసి మరీ బోర్ అయిపోయింది. ఏ సినిమాలో చూసిన అదే వినోదం, అవే సన్నివేశాలు అతనివి అనిపిస్తుంది. 'ది ఫామిలీ స్టార్' అనే సినిమా మధ్య తరగతి కుటుంబానికి సంబందించిన కథ అని చెప్పినా, ఆ కుటుంబంలో జరిగే సంఘర్షణలని బలంగా దర్శకుడు పరశురామ్ చూపించలేకపోయాడు.



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com